పత్రికాప్రకటన కాకినాడ, 254.12.2018

డిస్ట్రిక్ట్ ఇనిషియేటీవ్స్ ప్రోగ్రాం క్రింద ఎస్.సి కార్పొరేషన్ ద్వారా 10 మంది లబ్దిదారులకు నూరు శాతం సబ్సిడి యూనిట్లను జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా సోమవారం రాత్రి తన చాంబరులో పంపిణీ చేశారు. కలెక్టరేట్ గ్రివెన్స్ సెల్‌లో జీవనోపాధుల కొరకు అర్జీ చేసుకున్న వికలాంగులు, వితంతువులు, హెచ్ఐవి ప్రభావిత వ్యక్తులకు ఈ పధకం క్రింద ఒక్కక్కరికీ 60 వేలు చొప్పున కిరాణా షాపులు, బట్టల కొట్లు వంటి ఉపాధి అంశాలు చేపట్టేందుకు నూరు శాతం సబ్సిడీతో ఆర్థిక ఆలంబన కల్పిస్తున్నారు. సోమవారం ఈ యూనిట్లు కొరకు సహాయం చెక్కులు అందుకున్న లబ్దిదారులు తమలో ధైర్యాన్ని నింపి క్రొత్త జీవితాన్ని అందించినందుకు జిల్లా కలెక్టర్‌కు ధన్యావాదాలు తెలియజేశారు. ఈ సహాయాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని, నిరాశా నిస్పృహలకు లోనౌతున్న వారికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆయన లబ్దిదారులను కోరారు. ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న మూడో విడత పేదరికం గెలుపు కార్యక్రమం ద్వారా ఈ పధకం క్రింద మరో 40 మందికి ఆర్థిక సహాయం అందించనున్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్-2 సిహెచ్. సత్తిబాబు, జడ్‌పి సిఈఓ విద్యాసాగర్, బిసి కార్పొరేషన్ ఈడి యం.జ్యోతి, ఎస్ కార్పొరేషన్ ఈఓ డా.ఎన్.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.